# మోడల్ పేపర్ - 2

# ప్రథమ భాష తెలుగు పేపర్-2

సమయం: గం.2:45 ని మార్కులు: 40

**పార్ట్ - A & B**

**పార్ట్ - A**

I అవగాహన - ప్రతిస్పందన 12 మా

1 అ) ఈ క్రింది వాక్యాలను సంఘటన ఆధారంగా వరుసక్రమంలో రాయండి 4×1=4 మా

అ. అమ్మా! నీవు చెప్పినట్లు చేస్తా. భరతుడంటే నాకు ప్రాణం అన్నాడు రాముడు.

ఆ కైక మాటలకు స్పృహ కోల్పోయాడు దశరథుడు

ఇ. తండ్రిగారి కోరిక ఏమిటో చెబితే, తప్పక పాటిస్తా. రాముడు ఆడిన మాట తప్పడు.

ఈ. మీరు చెప్పారు కదా! నేనిప్పుడే దండకారణ్యానికి వెడతా.

ఆ) కింది పద్యమును చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి 4×1=4 మా

సత్యసూక్తి ఘటించు, ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు జనులకు కలుషమడచు
కీర్తి ప్రకటించు చిత్త విస్ఫూర్తి జేయు
సాధు సంగంబు సకలార్థ సాధనంబు

ప్రశ్నలు

2. జనులకు కలుషమును పోగొట్టేదేది
3. సూక్తి అంటే ఏమిటి?
4. సాధు సంగమనగా నేమి?
5. ఈ పద్యానికి శీర్షికను ప్రకటించండి?

ఇ) కిందిపేరా చదివి ప్రశ్నలకు జవాబుల్వ్వండి 4 × 1/2 = 2మా

జీవితం యొక్క ముఖ్య ప్రయోజనం సక్రమంగా జీవించడం, ఆలోచించడం, వ్యవహరించడం. మనం ఏదైనా గొప్పదైన, శాశ్వతమైన దానిని సాధించే ముందు కఠినమైన, ఉక్కులాంటి క్రమ శిక్షణ ఉండి తీరాలి. ఆక్రమశిక్షణ కేవలం విద్యా సంబంధమైన వాదన నుండి హేతువుకు, తర్కానికి విజ్ఞప్తి చేయటం ద్వారా రాదు. క్రమ శిక్షణను ప్రతికూలత అనే పాఠశాలలోనే నేర్చుకోవాలి. సంతృప్తి ప్రయత్నంలో ఉంటుంది గాని సాధించుటలో ఉండదు. సంపూర్ణ కృషి విజయాన్నిస్తుంది.

ప్రశ్నలు

6. శాశ్వతమైన దానిని సాధించే ముందు ఎటువంటి క్రమశిక్షణ ఉండాలి?

7. క్రమశిక్షణ ఎక్కడ నేర్చుకోవాలి?

9. ఏది విజయాన్నిస్తుంది?

10. సంతృప్తి ఎక్కడ ఉంది?

గురువు : ఇదేవిట్రా! సూది తెమ్మంటే తాటిదూలం తెచ్చావు?

శిష్యులు : సూది కూడా తెచ్చామండి.

గురువు: ఎక్కడుందిరా సూది?

శిష్యులు: తాటి దూలానికి గుచ్చి తెచ్చాం గురువు గారు

గురువు: కష్టసుఖాలు పంచుకోవాలన్నారు గదా! అందుకని సూదిని తాటి దూలానికి గుచ్చి తాటి దూలానికి గుచ్చి తాటిదూలం అందరం కలిసి మోసుకొని వచ్చాం.

కష్టం అందరం పంచుకున్నాం గదా గురువుగారూ!

గురువు: మీకు బుద్ధిలేదురా! ఇంత అమాయకులు – ఎలా బ్రతుకుతారో ఏమో!

ప్రశ్నలు

10. ఈ సంభాషణ ఎవరెవరి మధ్య జరిగింది?

11. దీని ద్వారా శిష్యులు ఎలాంటి వారని అర్థమైంది?

12. ఏవి పంచుకోవాలని గురువు చెప్పారు?

13. సుఖం వికృతి పదం ఏమిటి?

**II** వ్యక్తీకరణ – సృజనాత్మకత 18 మా

ఉ. ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయండి. 2 × 2 = 4 మా

14. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.

15. 'సీతను రాముడికి అప్పగించడమే అన్ని విధాలా మంచిది' అని హితవు పలికిన విభాషణుని మాటలనుబట్టి మీరేమి గ్రహించారు?

ఊ కింది ప్రశ్నకు పది పన్నెండు వాక్యాలలో సమాధానం రాయండి × 1 = 4 మా

16. శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై వనవాసానికి వెళ్ళడానికి గల పరిస్థితులను విశ్లేషించండి.

(లేదా)

సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

ఋ ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి 2 × 5 =10మా

17. మీరు సందర్శించిన పర్యాటక ప్రదేశాన్ని వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి?

లేదా

''నవసమాజంలో విద్యార్థుల పాత్ర'' అనే అంశం మీద వ్యాసం రాయండి.

18. మీ పాఠశాలను సందర్శించడానికి వచ్చిన గ్రామాధికారిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళిని రూపొందించండి?

లేదా

మీకు నచ్చిన ఒక దృశ్యాన్ని గాని సన్నివేశాన్ని గాని వర్ణించండి.

## పార్ట్ - B

సమయం: 30 ని మార్కులు: 10

**III** భాషాంశాలు (పద జాలం – వ్యారణాంశాలు)

క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదు చేయండి 20 × 1/2 = 10 మా

1. కనని తల్లిగా నిన్ను గౌరవింతును – దీనిని ఆధునిక వచనంగా మారిస్తే ( )
    1. జన్మను ఇచ్చినందుకు నిన్ను గౌరవిస్తాను
    2. జన్మలేని తల్లిగా నిన్ను గౌరవిస్తాను
    3. జన్మను ఇవ్వని తల్లిగా నిన్ను గౌరవిస్తాను
    4. జన్మనిచ్చిన తల్లిగా నిన్ను కొలుస్తాను.

2. ప్రజలు ధర్మము నాశ్రయించవలె – దీనికి ఆధునిక వాక్యం గుర్తించండి. ( )
    1. ప్రజలు ధర్మము పొందవచ్చు
    2. ప్రజలు ధర్మాన్ని ఆశ్రయించాలి
    3. ఆశ్రయించాలి ధర్మమును ప్రజలు
    4. ప్రజలు ఆశ్రయింపవలె ధర్మమును

3. రైతులు పంటలు పండించారు – కర్మణి వాక్యంగా మారిస్తే ( )
    1. పండించారు పంటలు రైతులు
    2. రైతులచే పంటలు పండించబడినాయి
    3. రైతులతో పంటలు పంరించబడును.
    4. రైతులు పండించారు పంటలు

4. కవిత్రయం చేత భారతం అనువదింపబడింది – కర్తరి వాక్యంగా మారిస్తే ( )
    1. భారతం కవిత్రయం అనువదింపబడెను
    2. అనువదింపబడెను కవిత్రయం భారతం
    3. భారతాన్ని కవిత్రయం అనువదిస్తుంది.
    4. కవిత్రయం భారతాన్ని అనువదించారు

5. ‘ నా తప్పును క్షమించు’ అని శివాజీ అన్నాడు – పరోక్ష కథనం గుర్తించండి. ( )
    1. నాయొక్క తప్పును క్షమించాలని శివాజీ అన్నాడు.
    2. నా తప్పు క్షమించండి అని శివాజీ అన్నాడు.

3. శివాజీ తప్పును క్షమించాలి అన్నాడు.
4. తన తప్పును క్షమించమని శివాజీ అన్నాడు.

6. సుందరకాండ చదవమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు – ప్రత్యక్ష కథనం గుర్తించండి ( )
1. 'తనకు సుందరకాండ చదవమని' ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. సుందరకాండ చదవమని ఉపాధ్యాయుడు చెప్పాడు.
3. ''తాను సుందరకాండ'' చదవాలని ఉపాధ్యాయుడు చెప్పాడు.
4. ఉపాధ్యాయుడు చెప్పాడు తనకు సుందరకాండ చదవమని

7. ఆనందం కళ్ళల్లో కరిగి ముత్యాలుగా మారి రాలుతున్నాయి – వ్యతిరేకార్థక వాక్యం ( )
1. ఆనందం కళ్ళల్లో కరిగి ముత్యాలుగా మారిపోతున్నాయి.
2. ఆనందం కళ్ళల్లో కరిగి ముత్యాలుగా మారి రాలడంలేదు
3. ఆనందం కళ్ళల్లో కరిగి ముత్యాలుగా మారడం లేదు.
4. ఆనందం కళ్ళల్లో కరిగి ముత్యాలుగా మారిపోతున్నాయి.

8. ఇవన్ని నాకు అద్భుతం అనిపిస్తాయి – వ్యతిరేఖ ఆర్థం ( )
1. ఇవన్ని నాకు అద్భుతం కావు
2. ఇవన్నీ నాకు అద్భుతాలు అనిపించలేవు
3. ఇవన్నీ నాకు అద్భుతాలు అనిపించవు.
4. ఇవన్నీ అద్భుతాలు కావని నా కనిపిస్తుంది.

9. రామకృష్ణుడు వివేకానందుడు శిష్యుడు – సంయుక్త వాక్యంగా మార్చి రాయండి ( )
1. రామకృష్ణుడు వివేకానందుడు గురువు
2. రామకృష్ణుడు శిష్యుడు వివేకానందుడు గురువు
3. రామకృష్ణుడు వివేకానందుడు గురుశిష్యులు
4. వివేకానందుడు గురువు రామకృష్ణుడు శిష్యుడు

10. చదువులు పూర్తయి ఉద్యోగాలకు దేవుళ్ళాట మొదలయింది – ఏ రకమైన వాక్యం ( )
1. సంయుక్త వాక్యం 2. సంశ్లిష్టి వాక్యము 3. సామాన్య వాక్యం 4. కర్తరి వాక్యం

11. శివాజీ నడుస్తూ వెళుతాన్నాడు – ఏ రకమైన వాక్యం ( )
1. శత్రర్థక వాక్యం 2. నిశ్చయార్థక వాక్యం 3. హేత్వర్థక వాక్యం 4. తద్ధర్మార్థక వాక్యం

12. రాజధానికి వచ్చి తిరిగి వెళ్ళాడు – గీతగీసిన పదం ఏ క్రియా పదం ( )
1. క్వార్థం 2. శత్రర్థకం 3. చేదర్థకం 4. అప్యర్థకం

13. నేటి విద్యార్థులు చక్కటి పౌరులుగా ఎదగ గలరు. ఏ రకమైన వాక్యం ( )

1. చేదర్థకం  2. శత్రర్థకం  3. క్త్వార్థం  4. అనుమత్యర్థకం

14. సందేహార్థక వాక్యానికి ఉదాహరణ గుర్తించండి. ( )

1. మీరు రావద్దు  2. వారు వెళ్ళవచ్చా  3. నేను తప్పక వస్తాను  4. వారందరికీ ఏమైంది.

ఈ కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో తెలపండి.

15. ఆరు నూరైనా

16. కబంధ హస్తాలు

17. కాల ధర్మం చెందడం

క్రింది పదాలనుపయోగించి సొంతవాక్యాలు రాయండి.

18. వన్నె చిన్నెలు

19. శ్రద్ధా సక్తులు

20. అమర్యాద

| స్థిరవాయిదాల పద్ధతి | తగ్గుతున్న నిల్వల పద్ధతి |
|---|---|
| 1) ప్రతి సంవత్సరం తరుగుదల మొత్తం స్థిరంగా ఒకే విధంగా ఉంది. | 1) ప్రతి సంవత్సరం తరుగుదల మొత్తం తగ్గుతూ ఉంటుంది. |
| 2) ప్రతి సంవత్సరం ఆస్తి కొన్న ఖరీదు మీద తరుగుదలను లెక్కిస్తారు. | 2) మొదటి సంవత్సరం ఆస్తి కొన్న ఖరీదు మీద తరువాత సంవత్సరాలలో తగ్గ తున్న నిల్వల మీద తరుగుదలను లెక్కిస్తారు. |
| 3) ఈ పద్ధతిలో తరుగుదల రేటును నిర్ణయించడం తేలిక | 3) ఈ పద్ధతిలో తరుగుదల రేటుని నిర్ణయించడం కష్టం. |
| 4) ఆదాయపు పన్ను చట్టం 1961 క్రింద గుర్తింపు పొంద లేదు. | 4) ఆదాయపు పన్ను చట్టం 1961క్రింద గుర్తింపు పొందింది. |
| 5) తరుగుదల, మరమ్మత్తు ఖర్చులు కలిపి లాభనష్టాల ఖాతాకు ఖర్చుగా రాసే మొత్తం ప్రతి సం॥ ఒకే విధంగా ఉంటుంది. | 5) తరుగుదల, మరమ్మతు ఖర్చులు కలిపి లాభనష్టాల ఖాతాకు ఖర్చుగా రాసీ మొత్తం ప్రతి సం॥ అసమానంగా ఉంటు |
| 6) ఆస్తి విలువను సున్నాకుగానీ, తుక్కు విలువకు సమానంగా గానీ తగ్గించవచ్చు. | 6) ఆస్తి విలువ సున్నాకు సమానంగా తగ్గిపోదు. |

| వ్యవహార నివేదిక | ఆస్తి అప్పుల పట్టీ |
| --- | --- |
| 1) ముఖ్య ఉద్దేశం సంవత్సర ప్రారంభపు, ముగింపు మూలధనాలను కనుక్కోవడం | 1) సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితిని కనుక్కోవడం |
| 2) కొన్ని ఆవర్జా ఖాతాలు, అంచనాల ఆధారంగా తయారు చేస్తారు. | 2) ఇది ఆవర్జా ఖాతాల ఆధారంగా మాత్రమే తయారు చేయబడుతుంది. |
| 3) వ్యవహారాల నివేదికను సంస్థ ఆర్థిక పరిస్థితికి ఋజువుగా కోర్టు అంగీకరించదు. | 3) ఆస్తి అప్పుల పట్టీని సంస్థ ఆర్థికస్థితికి ఋజువుగా కోర్టు అంగీకరిస్తుంది. |
| 4) అప్పులపై ఆస్తుల మిగులును మూలధనంగా నిర్ధారిస్తారు. | 4) ఆవర్జాలో మూలధనం ఖాతాని తయారు చేసి నిల్వను నిర్ధారిస్తారు. |